హుజూరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

జమ్మికుంటలో..

కొత్తపల్లిలో..

అరెస్టులు.. గృహ నిర్బంధాలు

హైదరాబాద్ వెళ్లకుండా బీఆర్ఎస్ నాయకులకు పోలీసుల అడ్డంకులు • రాణాల్లోనే నిరసన వ్యక్తం చేసిన గులాబీ శ్రేణులు

రాష్ట్ర రాజధానిలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ గూండా గిరికి నిరసనగా, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి మద్దతుగా జిల్లా నుంచి హైదరాబాద్ వెళ్లేందుకు సన్నద్ధమైన బీఆర్ఎస్ నాయకులను పోలీసులు శుక్రవారం ఉదయాన్నే అరెస్ట్ చేశారు. వాకింగ్ చేస్తుంటే కొందరిని, ఇండ్లల్లో కాలకృత్యాలు తీర్చుకుంటుండగా మరికొందరిని, హైదరాబాద్‌కు వెళ్లడానికి సిద్ధంగా ఉన్న వారిని నిర్ధాక్షిణ్యంగా అరెస్ట్ చేసి తమ వాహనాల్లో పోలీస్‌స్టేషన్లకు తరలించారు. ముఖ్య నేతలను గృహ నిర్బంధంలో ఉంచారు. సాయంత్రం సొంత పూచీకత్తుపై విడిచి పెట్టారు.

ఇల్లందకుంట పోలీస్‌స్టేషన్‌లో..

రామడుగులో..

చిగురుమామిడి: అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కార్పొరేషన్/ హుజూరాబాద్/ గంగాధర/ గన్నేరువరం/ ఇల్లందకుంట/ వీణవంక/ కొత్తపల్లి/ చిగురుమామిడి/ రామడుగు/ మానకొండూర్/ కరీంనగర్ రూరల్/ జమ్మికుంట/ చొప్పదండి, సెప్టెంబర్ 13: నగరంలోని పలువురు బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్‌తో పాటు నాయకులు చేతి చంద్రశేఖర్, మెరుగు శ్రీనివాస్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారితోపాటు కార్పొరేటర్ డిండి గాల మహేశ్, నాయకులు గందె మహేశ్, గుగ్గిళ్ల శ్రీనివాస్, కొండపల్లి సతీశ్, సాయికృష్ణ తదితరులను రెండో పోలీస్ స్టేషన్‌కు తరలించారు. హుజూరాబాద్‌లో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, సింగిల్‌విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్‌రెడ్డి, పార్టీ మండల, టౌన్ అధ్యక్షులు సంగెం అయిలయ్య, కొలిపాక శ్రీనివాస్, నాయకులు చొల్లేటి కిషన్‌రెడ్డి, ఇరుమళ్ల సురేందర్‌రెడ్డి, తాళ్లపల్లి శ్రీనివాస్, ఇమ్రాన్, గూడూరి ప్రతాప్‌రెడ్డి, గనిశెట్టి ఉమామహేశ్వర్, పోరెడ్డి దయాకర్‌రెడ్డి, కంకణాల వేణుగోపాల్‌రెడ్డి, రావుల రాజలింగారెడ్డి, సమ్మయ్య, ఆరెపల్లి ఎల్లయ్య, కొయ్యడ కమలాకర్, పంజాల సదానందం, మైకెల్, మనోహర్, కానుగంటి శ్రీనివాస్ తదితరులను అరెస్ట్ చేశారు. మధ్యాహ్నం రెండు గంటలకు సొంతపూచీకత్తుపై పోలీసులు వదిలిపెట్టారు. గంగాధర మండలం బూరుగుపల్లిలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఇంటిని పోలీసులు ఉదయం 4 గంటలకే చుట్టుముట్టి ఆయనను హౌస్ అరెస్టు చేశారు. అలాగే బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాగి మహిపాల్‌రావు, నాయకులు వేముల దామోదర్, వేముల అంజి, ఎండీ నజీర్, మడ్లపెల్లి గంగాధర్, గంగాధర మోహన్, గంగాధర నగేశ్, కల్లెపెల్లి నరేశ్, గుడిసె తిరుపతి తదితరులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గన్నేరువరంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు గంప వెంకన్న, ఎంపీటీసీల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు గుడెల్లి ఆంజనేయులు, నాయకులు తీగల మోహన్ రెడ్డి, న్యాత సుధాకర్, పుల్లెల లక్ష్మణ్, అటికం శ్రీనివాస్, గొల్లపల్లి రవి, మీసాల ప్రభాకర్, నగేశ్, బోయిన అంజయ్య తదితరులను అరెస్ట్ చేశారు. ఇల్లందకుంటలో మాజీ ప్రజాప్రతినిధులు పుట్ట రాజు, వెంకటస్వామి, యూత్ హుజూరాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ జవ్వాజి కుమారస్వామి, బీఆర్ఎస్వీ నియోజకవర్గ ఇన్‌చార్జి అలేటి శ్రీరామ్, బీఆర్ఎస్ నాయకులు రాకేశ్, అనిల్, కౌశిక్, అశోక్ తదితరులను పోలీసులు అరెస్ట్ చేశారు. వీణవంక మండలం మల్లారెడ్డి, వోరెం మధు, వోరెం క్రాంతి, మల్లెత్తుల సదయ్య, తదితరులను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కొత్తపల్లి మండలం చింతకుంటలో మాజీ వైస్ ఎంపీపీ భూక్యా తిరుపతినాయక్, కార్పొరేటర్లు జంగిల్ సాగర్, కృష్ణ గౌడ్, ఎదుల రాజశేఖర్, నాయకులు సయ్యద్ చాంద్ పాషా, ఫిరోజ్, ఎల్లయ్య, అజయ్, కనకయ్య, శ్రీనివాస్ తదితరులను పోలీసులు అరెస్ట్ చేశారు. చిగురుమామిడిలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నివాసంపై దాడిచేసిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య, మండల నాయకులు సన్నిల్ల వెంకటేశం, ఆకవరం శివప్రసాద్, బోయిని శ్రీనివాస్, బుర్ర తిరుపతి, మహంకాళి కొమురయ్య, యాళ్ల జనార్దన్ రెడ్డి, కల్వల సంపత్ రెడ్డి, పోత నవీన్ శ్రీనివాస్ ఉన్నారు. రామడుగులో పోలీసులు అరెస్టు చేసిన వారిలో గోపాల్‌రావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మామిడి తిరుపతి, బీసీసెల్ మండలాధ్యక్షుడు ఎడవెల్లి మల్లేశం, చాడ శేఖర్‌రెడ్డి, గుండి ప్రవీణ్, పెసరి రాజమౌళి, లంక మల్లేశం, తదితరులు ఉన్నారు. చిగురుమామిడి: అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే గాంధీ దిష్టిబొమ్మల దహనం

వీణవంక, సెప్టెంబర్ 13: చల్లూరు గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ దిష్టిబొమ్మలను బీఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. హైదరాబాద్‌లో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, ఆయన అనుచరుల దాడికి నిరసనగా చల్లూరు బస్టాండ్ ఆవరణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జక్కు నారాయణ, మాజీ ఎంపీటీసీ మల్లయ్య, నాయకులు రామిడి సంపత్‌రెడ్డి, దండి తిరుపతి, నగేశ్, జీవన్, సది, సంపత్ రెడ్డి, సుభాష్‌రెడ్డి, ఈదునూరి అనిల్, మధుసూదన్‌రెడ్డి, ఆవునూరి జీవన్, ఎలకపెల్లి నగేశ్, బైరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఫసియొద్దీన్, చెన్న మనేని నాగరాజు, అజాం, అరుణ్, రాహుల్, అనిల్, అభిలాష్ పాల్గొన్నారు.

గంగాధర పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

గన్నేరువరంలో..

కరీంనగర్ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో..

‘దళితబంధు’ రెండో విడుత నిధులు విడుదల చేయాలి

జమ్మికుంట, సెప్టెంబర్ 13: కేసీఆర్ ప్రభుత్వం దళితులు ఆర్థికంగా ఎదగడం కోసం ప్రారంభించిన దళితబంధు రెండో విడుత నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని గాంధీచౌక్ వద్ద నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో వారు మాట్లాడుతూ, దళితబంధు నిధులు విడుదల చేయకపోతే రానున్న రోజుల్లో పోరాటాలు తప్పవని హెచ్చరించారు. జమ్మికుంట పట్టణంలో ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారిపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెస్పీ జాతీయ అధ్యక్షుడు రుద్రారం రామచంద్ర, ఎమ్మెస్పీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఇంజం వెంకటస్వామి, జిల్లా నాయకులు రేణుకుంట్ల సాగర్, సమ్మయ్య, రవీందర్, అంబాల మధునయ్య, జూపాక వేణుమాధవ్, వంతడుపుల సంపత్, పర్లపెల్లి తిరుపతి పాల్గొన్నారు.

ఎస్సారార్‌లో యువ టూరిజం క్లబ్

కమాన్‌చౌరస్తా, సెప్టెంబర్ 13 : జిల్లా కేంద్రంలోని ఎస్సారార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యువ టూరిజం క్లబ్ సుమారు 50 మంది విద్యార్థులతో ఏర్పాటు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై సత్యనారాయణ ఆధ్వర్యంలో కళాశాల చరిత్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ కనపర్తి సుధాకర్‌ను యువ టూరిజం క్లబ్ కోఆర్డినేటర్‌గా నియమించారు. సమావేశంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాజయ్య, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ హర్జోత్ కౌర్, స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ ఎం శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ ఎం మల్లారెడ్డి, డాక్టర్ నరేశ్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ అర్జున్ పాల్గొన్నారు.

కొనసాగిన నిరసన

ముకరంపుర/హుజూరాబాద్ టౌన్, సెప్టెంబర్ 13: విద్యుత్ సంస్థలో 30 ఏళ్లుగా కొనసాగుతున్న మెరిట్ కమ్ రోస్టర్, ప్రమోషన్, సీనియారిటీ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ శుక్రవారం ఎన్పీడీసీఎల్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం(621)ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. తమ డిమాండ్లను నెరవేర్చాలని భోజన విరామ సమయంలో సర్కిల్ కార్యాలయ ఆవరణలోని ఎస్ఈ కార్యాలయం ఎదుట కొద్దిసేపు నిరసన తెలిపారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కే ఆనంద్, బండారి చంద్రయ్య, ప్రాంతీయ కార్యదర్శి వీ కిరణ్ కుమార్, సవ్వానాయక్, కరీంనగర్ టౌన్, రూరల్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఆరేపల్లి శామయ్య, మల్లేపల్లి అంజయ్య, రాంరత్నం, సభ్యులు పాల్గొన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని డివిజన్ ఆఫీస్ ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమంలో సంజీవరావు, లక్ష్మణ్, వేణుగోపాల్, జంబూలాల్, రవి, యాదగిరి, సంపత్ కుమార్, కుమారస్వామి, ఆది బాబు, నారాయణ, రమేశ్, శ్రీధర్, సంపత్, శ్రీనివాస్, సాంబమూర్తి, క్రాంతి కుమార్, సూర్య పాల్గొన్నారు.

వర్గీకరణ కమిటీలోనూ మాలలకు అన్యాయం

తెలంగాణచౌక్, సెప్టెంబర్13: ఎస్సీ ఎస్టీ వర్గీకరణ తీరుపై అధ్యయనం, సిఫారసులకు రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చైర్మన్‌గా రాష్ట్ర ప్రభుత్వం వేసిన కమిటీ వెంటనే ఉపసంహరించుకోవాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో కన్వీనర్ నల్లల కనకరాజు డిమాండ్ చేశారు. నగరంలోని సంఘ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మాల మంత్రిని ఎందుకు కమిటీలో చేర్చలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు మాజీ ఎంపీపీ రమేశ్, నాయకులు దశరథం, నర్సింగరావు, మాణిక్యరావు, మహేందర్ పాల్గొన్నారు.

ఓపెన్ ప్రవేశాలకు 30వ తేదీ ఆఖరు

కమాన్‌చౌరస్తా, సెప్టెంబర్ 13 : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 2024-25వ విద్యాసంవత్సరంలో ఓపెన్ డిగ్రీ ప్రవేశాల గడువును సెప్టెంబర్ 30వ తేదీ వరకు పొడిగించినట్లు మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వరలక్ష్మి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివరాలకు 73829 29755 నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

రైతును సన్మానించిన మార్కెట్ కార్యదర్శి

జమ్మికుంట, సెప్టెంబర్ 13: జమ్మికుంట పత్తి మార్కెట్‌కు కొత్తపత్తిని తీసుకువచ్చిన గాండ్ల మొగిలి అనే రైతును మార్కెట్ కార్యదర్శి మల్లేశం ఘనంగా సన్మానించారు. మండలంలోని ఇల్లందకుంటకు చెందిన గాండ్ల మొగిలి శుక్రవారం పత్తి మార్కెట్‌కు 2 బస్తాల కొత్త పత్తి తీసుకురాగా, సాయికృష్ణ ట్రేడర్స్ అడ్డి, కమీషన్ మర్చంట్ రూ. 7119కు కొనుగోలు చేశారు. కార్యక్రమంలో ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్.రాజా, మార్కెట్ సిబ్బంది, ఖరీదుదారులు, అడ్డిదారులు, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థుల ప్రతిభ

హుజూరాబాద్ టౌన్, సెప్టెంబర్ 13: పట్టణంలోని వీణవంక మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులు పతకాలతో ప్రభంజనం సృష్టించారు. మండల స్థాయి ఆటల పోటీల్లో 8 బంగారు పతకాలు సాధించారు. అండర్17, అండర్14 విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, వంద మీటర్ల పరుగు, షార్ట్ పుట్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచారు. వారిని ప్రిన్సిపాల్ సంపత్, పీఈటీ భరత్‌ను అభినందించారు.

దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి

సైదాపూర్/హుజూరాబాద్ టౌన్, సెప్టెంబర్ 13: హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్ సైదాపూర్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, ప్రధాన కార్యదర్శి చెల్లాల్ల రాజేశ్వర్‌రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై జరిగిన దాడిని బీఆర్ఎస్ సోషల్ మీడియా రాష్ట్ర నాయకుడు గాలి రాకేశ్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.

సీతారాం ఏచూరికి నివాళి

తెలంగాణచౌక్/ విద్యానగర్/ కమాన్‌చౌరస్తా/ శంకరపట్నం/హుజూరాబాద్ టౌన్, సెప్టెంబర్ 13: సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి నాయకులు నివాళులర్పించారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో ఏచూరి మృతికి సంతాపకంగా సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి పార్టీ జెండాను అవనతం చేశారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నగరంలోని ఎల్ఐసీ డివిజనల్ కార్యాలయంలో భోజన విరామ సమయంలో నిర్వహించిన ఏచూరి సంతాప కార్యక్రమంలో ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ కరీంనగర్ డివిజన్ అధ్యక్షుడు ఏ రామ్మోహన్‌రావు, యూనియన్ ప్రధాన కార్యదర్శి వామన్‌రావు, డివిజనల్, డీవో యూనిట్ నాయకులతోపాటు డివిజనల్, బ్రాంచ్ వన్ కార్యాలయాల ఉద్యోగులు పాల్గొన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంకమ్మతోటలోని జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సీతారాం ఏచూరి సంతాప కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జుల శ్రీకాంత్. జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి అరవింద్, జిల్లా ఉపాధ్యక్షుడు తిప్పర పురోహిత్, జిల్లా కమిటీ సభ్యులు రత్నం సురేశ్, సందేశ్, త్రిష పాల్గొన్నారు. శంకరపట్నం మండల కేంద్రంలోని సీఐటీయూ జెండా గద్దె వద్ద ఏచూరి చిత్రపటానికి సీపీఎం, సీఐటీయూ నాయకులు మైదంశెట్టి యుగంధర్, తిరుపతి, కొట్టె రాజిరెడ్డి, ఐలయ్య, సమ్మయ్య, రాజు, రవి, మొగిలి, శివ, వెంకన్న పూలమాలలు వేసి నివాళులర్పించారు. హుజూరాబాద్ పట్టణంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏచూరి సంతాప కార్యక్రమంలో సభ్యులు రవీందర్, రత్నం, సతీశ్, రవీందర్, ప్రభాకర్, రామ్, శంకర్ గౌడ్, కిషన్, రాజలింగం పాల్గొన్నారు.

‘ఆర్ కృష్ణయ్యకు పద్మ శ్రీ ఇవ్వాలి’

తెలంగాణచౌక్, సెప్టెంబర్ 13: బీసీ ఉద్యమకారుడు ఆర్ కృష్ణయ్యకు పద్మశ్రీ అవార్డు ఇవ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అది మల్లేశం డిమాండ్ చేశారు. సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య జన్మదినం సందర్భంగా తెలంగాణ చౌక్‌లో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. నాయకులు శ్రీనివాస్, శ్రీధర్‌రాజ్ పాల్గొన్నారు.

సాగులో సస్య రక్షణ చర్యలు చేపట్టాలి

కరీంనగర్ రూరల్, సెప్టెంబర్ 13 : కూరగాయల సాగులో రసాయనిక మందులు, ఎరువులు వినియోగించడం వల్ల వాటి అవశేషాలు అందులో ఉండిపోయే ప్రమాదం ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకుని సమగ్ర సస్య రక్షణ చర్యలు పాటించాలని కేంద్ర సమగ్ర సస్యరక్షణ అధికారి సునీత రైతులకు సూచించారు. శుక్రవారం దుర్శేడ్‌లోని రైతు వేదికలో కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం హైదరాబాద్ ఆధ్వర్యంలో కూరగాయల పంటల్లో సమగ్ర సస్యరక్షణ పద్ధతులపై రైతులు, పురుగుల మందుల డీలర్లతో నిర్వహించిన శిక్షణ తరగతుల్లో ఆమె పాల్గొని పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో డీఏవో భాగ్యలక్ష్మి, డీహెచ్‌వో వరంగల్ శాస్త్రవేత్త శ్రీనివాస్‌రావు, ఏఆర్ఎస్ శాస్త్రవేత్త రాజేందర్ ప్రసాద్, ఏడీఏ రణభీర్ కుమార్, కరీంనగర్ సింగిల్‌విండో చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, దుర్శేడ్ సింగిల్ విండో చైర్మన్ తోట తిరుపతి, ఏవో సత్యం పాల్గొన్నారు. అనంతరం గోపాల్‌పూర్‌లోని కూరగాయల పంటల్లో క్షేత్ర పరిశీలన చేశారు.

జీవీఆర్ పరామర్శ

మానకొండూర్, సెప్టెంబర్ 13: మండల కేంద్రానికి చెందిన బోగం సుధాకర్(43) శుక్రవారం మృతిచెందగా బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు పరామర్శించారు. జీవీఆర్ వెంట మాజీ జడ్పీటీసీ తాళ్లపెల్లి శేఖర్‌గౌడ్, నాయకులు ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, ఉండింటి శ్యాంసన్, ఇస్కుల్ల అంజయ్య, కర్ణ కనకయ్య ఉన్నారు.

పొన్నం బేషరతుగా క్షమాపణ చెప్పాలి

హుజూరాబాద్ రూరల్, సెప్టెంబర్13: సర్పంచ్ పదవిని చులకన చేసి మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని మాజీ సర్పంచులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హుజూరాబాద్ మండల మాజీ సర్పంచులు మాట్లాడుతూ, పొన్నం ప్రభాకర్.. కౌశిక్‌రెడ్డిని సర్పంచ్ పదవికి కూడా అనర్హుడంటూ సంబోధించడం సబబు కాదన్నారు. మంత్రి పొన్నం క్షమాపణ చెప్పకుంటే ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో సర్పంచుల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు గూడూరి ప్రతాప్‌రెడ్డి, మాజీ సర్పంచులు మనోహర్, ఎల్లయ్య, రజిత, తిరుమలతో పాటు తదితరులు ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టరేట్, సెప్టెంబర్ 13: 2024-25 విద్యాసంవత్సరానికి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులు ఉపకారవేతనాల మంజూరుకు దరఖాస్తు చేసుకోవాలని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకుడు ఎం.నాగలైశ్వర్ తెలిపారు. ఈపాస్ వెబ్‌సైట్ http://telanganaepass.cgg.gov.in ద్వారా ఈ ఏడాది డిసెంబర్ 31లోగా రిజిస్టర్ చేసుకోవాలని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో సూచించారు.

ధర్నాను విజయవంతం చేయాలి

తెలంగాణచౌక్, సెప్టెంబర్ 13: లేబర్ వెల్ఫేర్ బోర్డు నిధులను వివిధ పథకాల ద్వారా కార్మికులకు అందించే బాధ్యతను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించడాన్ని నిరసిస్తూ ఈనెల 20న కలెక్టరేట్ ఎదుట నిర్వహిస్తున్న ధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేశ్ పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని సీఐటీయూ కార్యాలయం ముకుందాలాల్ మిశ్రా భవనంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐఎఫ్‌టీయూ, బీఆర్‌టీయూ, ఇతర స్వతంత్ర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ టికెట్లు దళితులకు కేటాయించాలి

తెలంగాణచౌక్, సెప్టెంబర్ 13: రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో దళితులకు టికెట్లు కేటాయించాలని బహుజన సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనారాయణ కాంగ్రెస్ పార్టీకి విజ్ఞప్తి చేశారు. నగరంలోని ప్రెస్ భవనంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బహుజన నాయకులు రాజయ్య, రమేశ్ పాల్గొన్నారు.

క్యాంపు కార్యాలయం ప్రారంభం

కమాన్‌చౌరస్తా, సెప్టెంబర్ 13 : అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వీ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ కొత్తపల్లిలో క్యాంప్ ఆఫీస్ వేద మంత్రోచ్ఛారణల మధ్య ప్రారంభించారు. బ్రాహ్మణోత్తముల ఆశీర్వాదం అందుకొన్న నరేందర్‌రెడ్డి అనంతరం.. తల్లిదండ్రులు, విద్యాసంస్థల యాజమాన్యాలు, అభిమానులు, శ్రేయోభిలాషుల సమక్షంలో క్యాంప్ ఆఫీస్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, పట్టభద్రుల సంక్షేమానికి చేయాతనిస్తానని హామీ ఇచ్చారు.

కొత్తపల్లిలో కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న నరేందర్ రెడ్డి

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని అభినందిస్తున్న కరస్పాండెంట్ రాధాకృష్ణ

రామడుగు, సెప్టెంబర్ 13 : గోపాల్‌రావుపేట శ్రీ ప్రగతి హైస్కూల్‌కు చెందిన 10వ తరగతి విద్యార్థి దండవేణి రామ్‌తేజ్ రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఇటీవల రామడుగు మండల కేంద్రంలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో మంచి ప్రతిభ చూపిన రామ్‌తేజ్ ఈ నెల 13, 14వ తేదీల్లో హనుమకొండలో జరుగనున్న రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొననున్నాడు. రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైన రామ్‌తేజ్‌ను శ్రీ ప్రగతి హైస్కూల్ కరస్పాండెంట్ అన్నధానం రాధాకృష్ణ శుక్రవారం పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఇక్కడ ప్రధానోపాధ్యాయుడు మునీందర్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

కొత్తపల్లి, సెప్టెంబర్ 13 : హనుమకొండలో ఈ నెల 14, 15 తేదీల్లో జరుగనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అండర్-14 హ్యాండ్‌బాల్ చాంపియన్ షిప్ పోటీలకు స్థానిక పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి సీహెచ్ సంజయ్ ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా సంజయ్‌ను పాఠశాల చైర్మన్ డాక్టర్ ఇ ప్రసాదరావు, డైరెక్టర్స్, ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

భాషా సాంకేతికతపై విస్తృతోపన్యాసం

కమాన్‌చౌరస్తా, సెప్టెంబర్ 13 : జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ‘భాషా సాంకేతికత’ అంశంపై విస్తృత ఉపన్యాసం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వక్తగా హుజూరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సహ ఆచార్యులు డాక్టర్ కొత్తిరెడ్డి మల్లారెడ్డి పాల్గొని మాట్లాడారు. భాషా సాంకేతికతను తెలుగు విద్యార్థులు ఎలా ఉపయోగించుకోవాలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల తెలుగు శాఖ అధిపతి డాక్టర్ బూర్ల చంద్రశేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుంచి రోజు విడిచి రోజు నీటి సరఫరా

కార్పొరేషన్, సెప్టెంబర్ 13: నగరంలోని లో లెవల్ పరిధిలోని రాంపూర్, భగత్‌నగర్, మార్కెట్, హౌసింగ్‌బోర్డు రిజర్వాయర్ల పరిధిలో శనివారం నుంచి రోజు విడిచి రోజు నీటి సరఫరా ఉంటుందని ఎస్ఈ రాజ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పంప్ హౌస్‌లో విద్యుత్ మోటర్ల మరమ్మతులు సాగుతున్నందున సరఫరాలో అంతరాయాలు జరుగుతున్నాయన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

వీణవంక, సెప్టెంబర్ 13: హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని బీఆర్ఎస్ మండల నాయకులు హైదరాబాద్‌లోని ఆయన నివాసం వద్ద కలిశారు. గురువారం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తన అనుచరులతో కలిసి హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి చేయగా, వీణవంక మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక- తిరుపతిరెడ్డి, న